ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 18 జూలై 2025
పేజీలు : 10

# చేపల ఉత్పత్తిలో తెలంగాణను అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం




- యువతకు నైపుణ్యాలను పెంపొందించేలా యూత్ సర్వీసెస్ కేంద్రం ఏర్పాటు
- ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- రాష్ట్ర పశుసంవర్ధక యువజన క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి
- కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రజలకు చేరువ చేయాలి
- జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి
- దిశా కమిటీ చైర్మన్, ఎంపీ డా: మల్లు రవి

# యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం



పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలను ఆన్లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# కుట్టు మిషన్‌లు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

-మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది

-500 కోట్లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తా: మంత్రి వాకిటి శ్రీహరి



నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎవరు ఎన్ని ప్రెస్ మీట్ లు పెట్టిన మీ అందరి ఆశీర్వాదాలతో మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మైనార్టీ మహిళలకు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్ తో కలిసి కుట్టు మిషన్లు పంపిణీ

# చేపల ఉత్పత్తిలో తెలంగాణను అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం




**వనపర్తి ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి):** చేపల ఉత్పత్తిలో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పశు సంవర్ధక, యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశా కమిటీ చైర్మన్ మల్లురవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దిశా కమిటీ సభ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. దిశా కమిటీ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చేపల ఉత్పత్తిలో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చేపల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, పదేళ్లలో దాదాపు రూ. 80 కోట్ల నష్టం జరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే రోజుల్లో 82 కోట్ల చేప పిల్లలను వదలబోతున్నామని, ఆ తర్వాత వాటి ఉత్పత్తి చేసి కోల్డ్ స్టోరేజ్ లోను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేలా ప్రతి నియోజకవర్గానికి రెండు ఎకరాల స్థలంలో ఒక యూత్ సర్వీసెస్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక క్రీడల విషయంలో కూడా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సీరియస్ గా ఉందని ఇందుకోసం రూ. 750 కోట్ల బడ్జెట్ను కేటాయించిందని చెప్పారు. జిల్లాలో చేపల ఉత్పత్తి చేసేందుకు ప్రత్యేక చేపల పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రైతుల నుంచి సన్నబియ్యాన్ని జవాబుదారీగా ఉండేలా పనిచేయాలని, బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గానికి క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మినీ స్టేడియాలు, స్పోర్ట్స్ పాఠశాలలు కేటాయించాలని శాసనసభ్యులు మేఘా రెడ్డి మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గంలో కడుకుంట్ల, చందాపూర్ రంగాపూర్ తాటిపాముల గ్రామాల్లో పశు సాధించాలని జిల్లా పశుసంవర్ధక అధికారికి సూచించారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన జీవాల విషయంలోనూ రైతులకు వేగంగా పరిహారం అందేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దిశా కమిటీ చైర్మన్ మల్లురవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అయిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, తో పాటుగా అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజలందరికీ చేరువ చేసే విధంగా బ్యాంకర్లు పనిచేయాలని సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఈ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో బ్యాంకులు సఫలీకృతమయ్యాయని, రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. మరి ముఖ్యంగా ప్రైవేటు బ్యాంకర్లు వీటిపై దృష్టి సాధించడం లేదని ఈ ఆయా పథకాలను ఖాతాదారులందరికీ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తపాలా శాఖకు సంబంధించి భీమా పథకాలు అమలు చేయడంలో వెనుకబడ్డారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేటు బ్యాంకర్లు ఈ పథకాలను ప్రజలకు చేరువచేసి సోషల్ రెస్పాన్సిబిలిటీని కనబరచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల కు సంబంధించి రుణాలను గ్రౌండ్ చేయడంలో వేగం పెంచాలన్నారు. ఇంకా పెండింగ్ లో ఉన్న యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక పీఎం ఈజిపి పథకానికికి సంబంధించి యూనిట్లను గ్రౌండింగ్ చేయడంలో జిల్లా పరిశ్రమల శాఖ పనితీరు విధంగా పనిచేయాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా అన్ని బ్యాంకుల వద్ద ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టులకు సంబంధించిన లిస్టులను ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఉపాధి మార్గాలను చూపించాలని సూచించారు. ఇక జిల్లా పరిషత్ కు సంబంధించి 2021-22 జిల్లా పరిషత్ ప్రత్యేక నిధుల్లో భాగంగా పెండింగ్లో ఉన్న 11 పనులను ఇప్పటివరకు పూర్తి చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే కలెక్టర్కు తెలియజేయాలని సూచించారు. ఇవే కాకుండా నీటిపారుదల శాఖకు సంబంధించి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కూడా వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ పై అసహనం వ్యక్తం చేశారు. కాన్ చెరువు కాలువకు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను కూడా వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల భర్తీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీ లాడ్స్ నిధుల్లో భాగంగా పెండింగ్లో ఉన్న నాలుగు గురించి ఎంపి ఆరా తీశారు. మిషన్ మధుమేహ కార్యక్రమం గురించి తెలుసుకున్న ఎంపీ ప్రజలకు మధుమేహ పరీక్షలు చేసిన తర్వాత జీవన శైలిలో మార్పులను చెప్పడమే కాకుండా, మందులను కూడా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్, జి జి హెచ్ సూపరిండెంట్ సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా భూగర్భ జల శాఖ అధికారి సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎంపీ షోకాస్ నోటీసులు జారీ చేయమని కలెక్టర్కు సూచించారు. వనపర్తి లోని నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ త్వరగా అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారికి సూచించారు. జిల్లాలో అప్లై చేసుకున్న వారందరికీ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇక విద్యుత్ శాఖకు సంబంధించి అర్హులై ఉండి ఇంకా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు పొందని వారి వివరాలు తీసుకొని వారందరికీ లబ్ది చేకూరే విధంగా అధికారులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే శంకుస్థాపన నోచుకొని ఇంకా పెండింగ్లో ఉన్న సబ్స్టేషన్లను వేగంగా పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని చెప్పారు. ఇక వ్యవసాయ శాఖ తరఫున అర్హులై ఉండి ఇంకా రెండు లక్షల రూపాయల రుణమాఫీ పొందని వారు ఎవరైనా ఉంటే వారికి లబ్ధి చేకూరే ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో ఎంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారని ఆరా తీసిన ఎంపీ ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల నివేదికను సమర్పించాలని సూచించారు. అదే విధంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల విషయంలో అధికారులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా అటవీశాఖాధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, ధనలక్ష్మి, శంకర్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్యయత్నానికి పాల్పడ్డ సుపారీ గ్యాంగ్ అరెస్ట్

**రియల్ ఎస్టేట్ వ్యాపారంలో గొడవలతో హత్యకు సుపారీ ఇచ్చిన సభావత్ శ్రీను నాయక్**

**-బాలనగర్ పీఎస్ లో వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ నాగార్జున గౌడ్**



**జడ్చర్ల : జూలై 17 (ప్రజా జ్యోతి)** రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లావాదేవీల విషయంలో గొడవలు జరగడంతో వ్యక్తి హత్యకుసుపారి తీసుకొని హత్యాయత్నానికి ప్రయత్నించిన సుపారి గ్యాంగ్ లో ఏడుగురిని బాలనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా మరో ముగ్గురు తప్పించుకున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా డిఎస్పి పి వెంకటేశ్వర్లు జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ గురువారం సాయంత్రం బాలానగర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. బాలనగర్ మండల పరిధిలోని సింగమ్మగూడ తండాకు చెందిన సభావత్ శ్రీను నాయక్ (సేవాలాల్ శ్రీను) 42 అదే గ్రామానికి చెందిన సభావత్ బాలు నాయక్ 38 తో కలిసి గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారని వ్యాపార విషయంలో లావాదేవీల విషయంలో శీను నాయక్ కు బాలు నాయకుల మధ్య గొడవలు జరిగాయని పాత గొడవలను మనసులో పెట్టుకున్న సభావత్ శ్రీను నాయక్ ఎలాగైనా బాలునాయక్ అంతం చేయాలని ఉద్దేశంతో హైదరాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులకు సుపారీ ఇచ్చి బాలు నాయక్ ను హత్య చేయడానికి పథకాన్ని రచించాడు ఈ క్రమంలోనే ఈనెల 10వ తేదీన బాలనగర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ముందర నిలబడి ఉన్న బాలును సుపారి గ్యాంగ్ వాహనంతో ఢీకొని మరణాయుధాలతో దాడి చేశారని ఈ దాడిలో బాలు తప్పించుకున్నాడని బాలనగర్ పోలీసులకు ఈ విషయం ఫిర్యాదు ఇవ్వడంతో కేసు కేసు నమోదు చేశారు. మళ్లీ బాలు పై అటాక్ చేసి హత్య చేయడానికి రావడంతో బాలనగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సుఫారి గ్యాంగ్ లోని ఏడుగురిని పట్టుకున్నారని డీఎస్పీ వెల్లడించారు సుఫారి గ్యాంగ్ లో మొత్తం పదిమంది ఉండగా ఏడుగురిలో ఎ 2 బ్రహ్మ శ్రీధర్ సింగ్ రమేష్ నాయక్ ఏ 4 గుడ్డపట్టి వినయ్ కుమార్, ఏ 5 ముగ్గురు సాయినాథ్ బుల్లెట్ సాయి ఏ 6 అబ్రేష్ జైస్వాల్ ఏ 7 మహమ్మద్ ఖాసిం ఏ 9 కోట చిన్న చంద్రావు ఏ 10 రోహన్ సింగ్ జోర్దాన్ పట్టు పడ్డారని వీరంతా హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటూ సుపారి తీసుకుంటూ ఇలాంటి నేరాలకు పాల్పడుతూ ఉంటారని తప్పించుకున్న వారిలో ఏ 1 సభావత్ సేవాలాల్ శ్రీను నాయక్,ఎ,3 అఫ్రోజ్, ఏ 8 ముగ్గురు తప్పించుకున్నారని వారి కోసం పోలీసులు గాలిస్తున్నారని డి.ఎస్.పి వెల్లడించారు. వీరిని అరెస్ట్ అరెస్ట్ చేసిన వారిలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ బాలనగర్ ఎస్సై లెనిన్ బాలనగర్ పిఎస్ కానిస్టేబుల్ బాలచంద్రుడు వెంకటేష్ లను డిఎస్పీ అభినందించారు వీరితో పాటు రాజాపూర్ ఎస్సై శివానంద గౌడ్ బాలనగర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం

**నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి**

**రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తిలో ఏర్పాటు**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జులై 17 (ప్రజా జ్యోతి):** పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలను ఆన్లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూః తిమ్మప్ప స్వామి దేవస్థానములో 19నుండి అఖండ సప్తాహ భజన

**మల్దకల్ జూలై17(ప్రజా జ్యోతి డివిజన్):** జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ ఆదిశిలా క్షేత్రము మదల్కల్లో వెలసిన శ్రీ స్వయంభూః లక్ష్మీ వేంకటేశ్వర స్వామి సన్నిధియందు అఖండ జ్యోతి సప్తహ భజన (7 రోజులు) కార్యక్రమాలు జరుపబడును. స్వస్తిశ్రీ శాలివాహనశక వర్షంబులు 1947 విశ్వావసు నామ సం॥ అషాడ బ॥ నవమి తేది 19-07-2025 శనివారము ఉ? 11-00 గం.ల నుండి మొదలుకొని శ్రావణ శు? విదియ తేది 26-07-2025 శనివారము ఉ॥ గం.11-00 ని.లకు వరకు పూర్తి అగును.ఈ కార్యక్రమాలు దేవస్థానములో ప్రారంభమై దేవాలయ ఆలయ ప్రాంగణములో ముగించబడును. సకాలములో వర్షములు వచ్చుటకు, అతివృష్టి, అనావృష్టి కాకుండగా పాడిపంటలు పండి సస్యశ్యామలముగా ఉండుట కొరకు, ప్రజలందరికి ఆయు ఆరోగ్య సంపదలు కలుగుటకు, ఈ కార్యక్రమము ఏర్పాటు చేయనైనది.ఇట్టి కార్యక్రమమునకు భక్తాదులు భజన మండలీలు మరియు సంగీత విద్వాసులు సహకరించి ఈ సప్తహ భజన కార్యమును దిగ్విజయము చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అని ఈఓ తెలిపారు.19-07-2025 శనివారం రోజున ఎల్కూర్, కుర్తిరావుల్ చెర్వు, శాసంపల్లె, ఉలిగేపల్లి, గుడిదొడ్డి భక్తులు, 20-07-2025 ఆదివారం మల్లెందొడ్డి, బింగిదొడ్డి, చిన్న తాంద్రపాడు, మంగంపేట,పరీపురం భక్తులు, 21-07-2025 సోమవారం సంకాపురం, బిజ్జరం, పొరుచర్ల, (అరగిద్ద శంకర్నగర్), ఈదుల గార్లపాడు భక్తులు, 22-07-2025 మంగళవారం పచ్చర్ల,నీలిపల్లె, సద్దనోనిపల్లె, ఉత్తనూర్, తుపత్రాల భక్తులు, 23-07-2025 తనగల, విఠలాపురం, పెద్దపల్లి, కాకులారం, తుమ్మసిపల్లె భక్తులు, 24-07-2025 గురువారం నాగర్ దొడ్డి, అయిజ, పాతర్ల, పాల్వాయి, శనిగెపల్లి భక్తులు, 25-07-2025 తాటికుంట, అమరవాయి, ఇందువాసి కొంకల, మద్దెలబండ భక్తులు భజనలు చేస్తారని ఈఓ తెలిపారు. సప్తహ భజన ప్రారంభకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభిస్తారూ.భజన భక్తాదులకు మాత్రమే భోజన వసతి కలదు. సప్తహా భజన ముగింపు కార్యక్రమములో బాగంగా తేది 25-07-2025 శుక్రవారము రాత్రి గద్వాలలో నదిఅగ్రహారం దగ్గర గల కృష్ణాతీరం చేరుకుని తేది 26-07-2025




శనివారము ఉదయం నది స్నానము ఆచరించి,పాదయాత్రతో వాల్మీకి పూజారులు కృష్ణా జలాలతో దేవత విగ్రహాల అభిషేకం జరుగుతుంది. మదల్కల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయము చేరుకొని కృష్ణానది జలంతో అభిషేకాలు నిర్వహించి సప్తహా భజన ముగింపు కార్యక్రమములో పాల్గొనగలరని భక్తులను ఆహ్వానించనైనది.ఇట్టి కార్యక్రమములలో సంప్రదాయ దుస్తులతో ధరించి నుదిటిన నామముతో భక్తులు పాల్గొంటారని ఆలయ చైర్మన్ పట్వారీ ప్రహ్లాదరావు,ఈఓ సత్యచంద్రారెడ్డి లు తెలిపారు.

## మొక్కలు పర్యావరణానికి పునాదులు

**-ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్: జులై 17 ప్రజా జ్యోతి** మొక్కలు పర్యావరణానికి పునాదులని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం తెలకపల్లి మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి కల్వకుర్తి రోడ్డులో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పునాదులు వేశారు.అనంతరం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాఆలయం సమీపంలో నూతనంగా మంజూరైన డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి పథంలో మరో అడుగు వేసారు.పర్యావరణ పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తోన్న ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ జంగయ్య,యూత్ అధ్యక్షుడు వినోద్,మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో గోరింటాకు సంబరాలు..





**దేవరకద్ర జులై 17 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా గురువారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి పూజలు చేసిన అనంతరం ఆర్యవైశ్య మహిళలు గోరింటాకు పెట్టుకున్నారు. ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎంతో శుభ ఫలితాలు దక్కుతాయని మహిళలు అంటున్నారు.

## జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక రైడ్స్

**పలు ఫిర్యాదులు అందడంతో నే తనిఖీలు ఏసిపి డిఎస్పి బాలకృష్ణలి**



**జడ్చర్ల : జూలై 17 (ప్రజా జ్యోతి)** అవినీతి .. అక్రమాలకు నిలయంగా మారిన జడ్చర్ల సబ్ రిజిస్టార్ కార్యాలయం పై గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రతిరోజు చేతులు తడవనిదే పనులు జరగవు అని.. ప్రతిరోజు కార్యాలయంలో పనిచేసే అధికారులతో పాటు.. క్రింది స్థాయి ఉద్యోగుల వరకు జేబులు నింపుకోని దే ఇండ్లకు వెళ్లరు అన్న ఫిర్యాదులు అందడంతో ఏసీబీ అధికారులు మధ్యాహ్నం భోజన విరామం తర్వాత తనిఖీలు ప్రారంభించారు. పలు రికార్డులు, రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. తనిఖీల ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే మీడియాకు వివరాలు వెల్లడిస్తామని సంబంధిత ఏసీబీ అధికారులు అంటున్నారు. కాగా జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు అనే తెలియగానే జడ్చర్ల మున్సిపాలిటీ తో పాటు నియోజక వర్గంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది చేతులు తడప నీదే రిజిస్ట్రేషన్లు కావు అనే ముద్ర ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ దొరికాడ లేక కిందిస్థాయి అధికారులు పట్టు పడ్డారా అని పట్టణ ప్రజలు ఆరాతిస్తున్నారు. ఈ సోదాలు నిరంతరం కొనసాగితేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

-మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది
-500 కోట్లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తా: మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 17 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎవరు ఎన్ని ప్రెస్ మీట్ లు పెట్టిన మీ అందరి ఆశీర్వాదాలతో మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మైనార్టీ మహిళలకు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్ తో కలిసి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నా నియోజకవర్గంలోని మైనారిటీలు అందరు మా మీద నమ్మకంతో మాకు ఓటు వేశారని మైనార్టీలు మామీద పెట్టిన నమ్మకాని వమ్ము చేయకుండా వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నా ప్రతి అభివృద్ధికి పనికి అడ్డుపడుతున్నారని, ఎవరు ఏమి చెప్పినా నేను మక్తల్ గడ్డను అభివృద్ధి చేస్తానని,రాష్ట్రంలో నియోజకవర్గాలకు వచ్చే నిధులలో మక్తల్ నియోజకవర్గానికి రెండింతలు 500 కోట్లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత తనకు మంత్రి పదవి రాకుండా ఎన్ని ఇబ్బందులు పెట్టి సోషల్



మీడియాలో ఎంతో దుష్ప్రచారం చేసారని, ఎవరు ఎన్ని చేసినా మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని మరవకుండా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఎవరివెన్ని ప్రెస్ మీట్లు పెట్టి తిట్టిన ప్రజల ఆశీర్వాదాలు తనకు ఉన్నాయని, ప్రెస్ మీట్ పెట్టిన వారందరూ తనకు అన్నలతో సమానం అని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,కోళ్ల వెంకటేష్,టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్,కట్ట వెంకటేష్,బోయ వెంకటేష్,మైనార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, అబ్దుల్ రెహమాన్,నూరుద్దీన్, సలాం, శంషుద్దీన్, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మైనార్టీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై 17 (ప్రజా జ్యోతి):** నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని అటు ప్రభుత్వ ఉద్యోగ కల్పన కోసం ఇటు స్వయం ఉపాధి కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి అర్హతకు తగ్గ ఉపాధిని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని ఇక్కడ నైపుణ్యాలను బట్టి ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఇక్కడ శిక్షణ పొందవచ్చునని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,



డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏనుగు నరసింహ రెడ్డి

**మహబూబ్ నగర్ జూలై 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్ నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఏనుగు నరసింహ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ని మర్యాద పూర్వకంగా కలిశారు. జూన్ 30 న రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు పదవీ విరమణ చెందడం తో స్పెషల్ కలెక్టర్ మధు సూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సెక్షన్



లు, సెక్షన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేయాలి

-ఆరోగ్య కేంద్రం తనిఖీలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూలై 17(ప్రజా జ్యోతి** తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను పరిశీలించి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రాత్రివేళలలో వైద్య సదుపాయాలు అందడంలేదని తెలిసి హాజరు పట్టికలు పరిశీలించి స్టాఫ్ నర్సులు, వైద్యులు ఎంతమంది విధుల్లో ఉన్నారో ఆరా తీసి రాత్రి ఒక్క నర్సు మాత్రమే విధుల్లో ఉండటం వంటి విషయాలను తెలుసుకొని,డి.ఎం.హెచ్.ఓ తో మాట్లాడి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.హాస్పిటల్లో 24 గంటల వైద్య సదుపాయం ఉండాలని,ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం కృషి చేస్తున్న సమయంలో,సిబ్బంది నిర్లక్ష్యం సహించరాదని ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తిగా నిబద్ధతతో వ్యవహరిస్తూ,అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ జంగయ్య,యూత్ అధ్యక్షులు వినోద్,మాజీ ఎంపీపీ బండా పర్వతాలు,మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 17 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని సత్య సాయి సేవ సంస్థ వారు అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సత్యసాయి సేవా సంస్థ యూత్ విభాగం ఆధ్వర్యంలో కాలేజీ టు కార్పోరేట్ అనే కార్యక్రమలో భాగంగా రేపటి తరం లీడర్స్ గా తయారు కావడానికి, సమాజం లో తమ వంతుగా గ్రామంలో ఒక్కరోజు వంటి గ్రామ సేవా కార్యక్రమాలలో కళాశాల విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం కల్పిస్తు కొన్ని కార్యక్రమాలను రూపొందించారు. శిక్షణ కార్యక్రమలో భాగంగా కార్పోరేట్ ఉద్యోగులు సునీల్, రమేష్,
అఖిల్ విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ వారు కృపారావు, సతీష్, కళాశాల అధ్యాపకులు తిరుపతి, నర్సోజి, లింగప్ప, బాలరాజ్,లక్ష్మి కాంత్ రెడ్డి,జాంగీర్, రమేష్ గౌడ్,మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు. పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదీ

10.000 వేల రూపాయలు నగదు జరిమానా

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 17: పోక్సో కేసులు నిందితుడికి జీవిత ఖైదీ పదివేల రూపాయల నగదు జరిమానా విధించినట్లు మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రత్యేక సెషన్స్ కోర్టు లో విచారణ చేయగా 2016లో 15 ఏళ్ల బాలికపై లైంగికంగా దాడి చేసిన వ్యక్తిపై విచారణ జరిపి జీవిత ఖైదీ విధించినట్లు న్యాయస్థానం పేర్కొంది.వివరాల్లోకి వెళితే గండీడ్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన జిలకర పురం కృష్ణయ్య(35) కు జీవిత ఖైదీగా విధిస్తూ తీర్పు వెలువడింది ఈ కేసు మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 ఆగస్టులో క్రైమ్ నెంబర్106/2016 ( యూఎస్)376(2) ఐపిసి సెక్షన్ 3 4 ఆఫ్ ఫోక్సో యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి అప్పటి దర్యాప్తు అధికారుల కృషి న్యాయవాదుల పట్టుదలతో న్యాయవ్యవస్థ ప్రకారం బాధితురాలికి న్యాయం లభించడం జరిగిందని వారు తెలిపారు. కేసు దర్యాప్తు చేసిన అధికారులు గయిబప్పా హెచ్ సి 2042. పిఎస్ మహమ్మదాబాద్ జే ఉపేంద్ర సిఐ.చేవెళ్ల/ పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్. బి కిషన్ సిఐ మహబూబ్ నగర్ రూరల్( ప్రస్తుత ఎ సి డి పి ఓ చేవెళ్ల) బాలస్వామి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహిళా కోర్టు పోక్సో కోర్ట్ ఎం జాన్ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహబూబ్ నగర్ వారు ప్రస్తుత పోలీస్ అధికారులు. బి గాంధీ నాయక్ సిఐ మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై శేఖర్ రెడ్డి మహమ్మదాబాద్ ఏ ఎస్ ఐ బాలకృష్ణ కోర్టు లైసెన్స్ అధికారులు తదితరులు ఉన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు 1 కృష్ణ పిసి నెంబర్ 3666 సెషన్స్ కోర్ట్ 2 రహీమ్ పిసి నెంబర్ 2769 3 శంకర్ పిసి నెంబర్ 2194 వీరంతా ఈ కేసులో న్యాయ విచారణ కొనసాగించి బాధితునికి న్యాయం అందించేందుకు కృషిచేసిన న్యాయస్థాన అధికారులకు పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ డి జానకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇట్టి కేసుల విషయంలో ప్రతి పోలీస్ సిబ్బంది చొరవ తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ఆమె తెలిపారు.

# 4 నెలల క్రితం ప్రేమ పెళ్లి... ఇప్పుడు ఆత్మహత్య

**హైదరాబాద్ :** ఆమెకి 29.. అతనికి 21.. అమ్మాయిది ఉత్తర్‌ప్రదేశ్.. అబ్బాయిది రాజస్థాన్.. ఇద్దరూ ప్రేమించుకున్నారు.. నాలుగు నెలలక్రితం పెళ్లి కూడా చేసుకున్నారు.. ఏమైందో ఏమో సడన్‌గా ఆత్మహత్య చేసుకుని ఇద్దరూ తనువుచాలించారు. హైదరాబా ద్‌లోని అంబర్‌పేటలో జరిగిందీ ఘటన. మృతులు యూపీ యువతి ఆసియాఖాన్, రాజస్థాన్ యువకుడు పవన్‌గా పోలీసులు గుర్తించారు. 4 నెల క్రితమే ఆసియా, పవన్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రేమ పెళ్లికి పవన్ ఇంట్లో ఒప్పుకోకపోవడంతో కొద్దిరోజులుగా విభేదాలు తలెత్తాయి. ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు ఆసియా, పవన్. అమ్మాయి ముస్లిం.. పేరు ఆసియాఖాన్.. యువకుడేమో హిందువు.. పేరు పవన్.. తన ప్రేయసి ముస్లిం కావడంతో తన పేరును అహ్మద్‌ఖాన్‌గా కూడా మార్చుకున్నాడు పవన్. జీవితం చిన్నది.. సంతోషంగా ఉందాం అంటూ కలిసి రీల్స్ కూడా చేసుకున్నారు. కానీ, పెళ్లి అయిన నాలుగు నెలలకే ఇద్దరూ కలిసి జీవితాన్ని ముగించారు.డ్యూటీకి వెళ్లొచ్చేసరికి ఫ్యాన్‌కి ఉరేసుకుని కనిపించింది ఆసియా. ప్రేయసి మరణాన్ని తట్టుకోలేని పవన్.. అతను కూడా అదే ఫ్యాన్‌కి ఉరేసుకుని మరణించాడు. ఆసియాకి గతంలోనే వివాహం కాగా ఓ బాలుడు ఉన్నారు. భర్తతో విడిపోయి.. పవన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కుటుంబాలను ఎదిరించి పెళ్లి చేసుకోవడంతో వీళ్లిద్దరినీ దూరం పెట్టాయి ఇరు కుటుంబాలు. దాంతో, బంధువులు ఎవరూ చూడ్డానికి కూడా రాలేదు. ఆసియా, పవన్ ఆత్మహత్యపై అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దాంతో, ఆ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## లంకాలలో కౌడి పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

బెల్లం ఉండల తులాభారంతో తుప్పిన నిర్వాహకులు ఎం.డి బాబుమియా



నర్వ జూలై 17 ( ప్రజాజ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని లంకాల గ్రామంలో గురువారం జరిగిన మౌలాలి కౌడి పీర్ల పగలు సవారి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ. మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని పీర్లను దర్శించుకున్నారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తులాభారం బెల్లం ఉండలతో తులాభారం ఎమ్మెల్యే సమక్షంలో నిర్వాహకులు ఎండి బాబు మీ అను ఒక తూకంలో కూర్చోబెట్టి బెల్లం ఉండలతో మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం అక్కడ జరుగుతున్న ఉత్సవాలను, మంత్రి ఆలకించారు, నియోజకవర్గంలో చిన్న పీర్ల పండుగ గలలు జిల్లాలోని మొదట ఊటుకూరు రెండవ స్థానంలో లంకల గ్రామం లో ఎంత బాగా జరుగుతుందని ఆయన ఆశ్చర్యపోయారు, ఈ సందర్భంగా మంత్రిని పీర్ల మజీద్ నిర్మాణానికి కొంత నిధులు కేటాయించాలని కో రగ చేద్దామని హామీ ఇచ్చారు, ఏ చివరి రోజు పగలు సవారి కావడంతో గ్రామస్తులు ఆలాయాడు తూ మహిళలు బొడ్డెమ్మ ఆటపాటలతో వేషాధారణలతో, మంత్రికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు, దాదాపు 40 నిమిషాల పాటు పీర్ల ఉత్సవాల వద్ద సమయం కేటాయించారు ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ : (టౌన్) జూలై 17(ప్రజా జ్యోతి ప్రభుత్వ ఇచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మండలానికి సంభందించిన కళ్యాణలక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనమని, పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదని,ఈ పథకాల ద్వారా ఆర్థికసహాయం అందించడంతో పాటు,ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రజల సంక్షేమమే ప్రధానమని అందుకే,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదేనని ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే,వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటానని అన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల్ ప్రెసిడెంట్ మిద్దె రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, ప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు, యువజన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జడ్చర్లను అభివృద్ధిలో ముందు ఉంచుతాం..

**-మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలతలి**

**-24వ వార్డు రంగారావు తోటలో కమిషనర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన**

**జడ్చర్ల : జూలై 17 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో నెంబర వన్ గా నిలిపేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు రంగారావు తోటలో సిసి రోడ్ల నిర్మాణానికి కమిషనర్ లక్ష్మారెడ్డి తో పాటు స్థానిక కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని తన వార్డులో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్డు పనులు పూర్తి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా కొత్త ట్రాన్స్ఫార్మ ర్ ను ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను సైతం సైతం



పరిష్కరించామన్నారు. తన వార్డుకు మరిన్ని నిధులు తీసుకొచ్చి మిగిలిన అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలతను కౌన్సిలర్ కాలనీవాసులు సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు రిటైర్డ్ ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ జూలై 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** భూ భారతి, రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేయాని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి భూ భారతి దరఖాస్తులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం, రేషన్ కార్డు ల ఫీల్డ్ ఎంక్వైరీ పై సమీక్షించారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సంబంధించి ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి, ఎంత మందికి నోటీసులు అందజేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరిష్కారం కానీ వారికి నోటీసులను తహసీల్దార్లు జారీ చేయాలని, దరఖాస్తుల లో పేరు, కులం, ఆధార్ కార్డు, అడ్రస్, మిస్సింగ్ సర్వే నెంబర్, సాదా బైనామా, ఫారెస్ట్ ఫీల్డ్, డెస్క్ పరిశీలన పూర్తి చేస్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని తహశీల్దార్ లను ఆదేశించారు.. తహశీల్దార్ల లాగిన్ లో పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు ఉన్నాయని, ఆర్.ఐ. ల వద్ద అప్లికేషన్ వెరిఫికేషన్ చాలా నిదానం గా చేస్తున్నారని, వెంటనే అన్ని అప్లికేషన్లను క్షుణంగా పరిశీలించి డి.ఎస్.ఓ. లాగిన్ కు పంపించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అక్రమ కట్టడాలు, ఆక్రమణలు




జరగకుండా పర్యవేక్షించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. భూత్పూర్ భూదాన్ స్థలానికి సంబంధించి అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి వివరాలను సమర్పించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. మండలంలో ఒక ఎకరం నుండి ఐదు ఎకరాల వరకు ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఎడ్యుకేషనల్, ఇతర ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేయడం కోసం సరైన స్థలాన్ని గుర్తించాలని, వారంలోపు స్థలానికి సంబంధించిన వివరాలను సమర్పించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ. నరసింహా రెడ్డి, ఆర్డీఓ నవీన్, కలెక్టరేట్ ఏ.ఓ. సువర్ణ రాజు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లాలోని చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 10 వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్భోజనం బావుంది... స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది.. ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తాన**



**నాగర్ కర్నూల్ : (టౌన్) జులై 17 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ నసీం సుల్తాన గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా విద్యను అందిస్తుందని ఉచిత హాస్టల్ వసతి,భోజనాలు, పుస్తకాలు,స్కూల్ యూనిఫాంలు,ఉపాధ్యాయ బృందం,క్రీడామైదానం,ఆహ్లాదకర వాతావరణం సదుపాయాలు,గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు.ఇంటర్మీడియట్ అనేది మీ భవిష్యత్తును తెల్పే దశ కాబట్టి ఈ రెండు సంవత్సరాలు పట్టుదలతో చదవాలని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించాలంటే ఇంటర్ అనేది మనకు ప్రామాణికమని,మీరు ఉన్నత స్థాయిలో స్థిరపడితే మీకు విద్య నేర్పించిన గురువులు,మీ తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని అన్నారు.20 సంవత్సరాలు బాగా కష్టపడి చదివితే మిగతా జీవితకాలం సంతోషంగా బ్రతకవచ్చని అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటేనే మన కోరికలు నెరవేరుతాయని,ఉన్నత స్థాయిలో స్థిరపడితే సమాజం గుర్తిస్తుందని,మనం సమాజానికి సేవ చేసే అవకాశం ఉంటుందని,సమాజంలో మనకు బాధ్యతలతో పాటు విధులు కూడా ఉంటాయి కాబట్టి వాటికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్.మధుసూదన్ రావ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,సంస్థ సిబ్బంది ఎం.కేశవరెడ్డి,ఎన్. రాజు,పత్రికా సోదరులు పాల్గొన్నారు.

## మహిళపై చేయి చేసుకున్న అటవీశాఖ అధికారి

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఎల్లబోడు గ్రామంలో పోడు భూముల వివాదంలో అటవీశాఖ అధికారి మహిళపై చేయిచేసుకున్నాడని మహిళలు ఆరోపించారు. తమ భూములను తమకు తిరిగి ఇవ్వాలని నిరసన తెలుపుతుండగా ఎక్కడపడితే అక్కడ తాకుతూ, జుట్టు పట్టుకొని ఈడ్చుకెళ్లారని ఆరోపించారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం :** లోకకల్యాణంకోసం శ్రీశైలం దేవస్థానం గురువారం రోజు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృ తాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి